teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 200 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 18 జనవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## రైల్వేలో సరికొత్త విప్లవం

తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించిన ప్రధాని

6గం. సమయం ఆదా చేస్తూ పట్టాలెక్కిన సెమీ హైస్పీడ్ రైలు



## సమ్మక్క- సారలమ్మ జాతరకు

# సర్వం సిద్ధం

12వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడి అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, జంపన్నలు సాగించిన వీరోచిత పోరాటమే ఈ జాతరకు ప్రాణం. కరువు కాలంలోనూ కప్పం కట్టాలని కాకతీయ సైన్యం ఒత్తిడి చేయగా, తమ ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీల త్యాగాన్ని భక్తులు నేటికీ స్మరించుకుంటారు. యుద్ధంలో గాయపడి చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమైన సమ్మక్కను కుంకుమ భరణి రూపంలో భక్తులు పూజిస్తారు. దీనికి సాక్షామే నేటికి అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మేడారం జాతర.

అడవి తల్లి ఆశీస్సులకై కదిలివస్తున్న కోట్లాది జనం

- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా
- 42,027 మంది సిబ్బందితో నిరంతర సేవలు
- 4,000 ఆర్టీసీ బస్సులతో ప్రత్యేక సర్వీసులు
- మంత్రి సీతక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో అధికార యంత్రాంగం







## ప్రభాకర్‌రావును జైల్లో పెట్టడమే లక్ష్యమా..?

- విచారణా.. వేధింపా? మండిపడ్డ సుప్రీంకోర్టు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సర్కార్‌కు షాక్
- మార్చి 10 వరకు నో అరెస్ట్
- ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిన జస్టిస్ నాగరత్నం
- విచారణ తీరుపై న్యాయమూర్తి సీరియస్

06





మేడారం క్యాబినెట్ సాక్షిగా

## ఆర్టీసీ కష్టాలకు మోక్షం కలగాలి

పరిష్కరించకుంటే నిరవధిక దీక్ష

సర్కార్ కు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అల్టిమేటం

.. వివరాలు 2లో

## చరిత్ర సృష్టించబోతున్న రేవంత్ సర్కార్



- నేడు మేడారంలో తెలంగాణ కేబినెట్ కొలువు
- వనదేవతల సాక్షిగా చారిత్రక పాలన
- రూ. 251 కోట్ల నిధుల వినియోగంపై చర్చ
- 1,500 మంది పోలీసులతో భద్రతా వలయం
- భక్తుల దర్శనాలకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు
- మరుసటి రోజు పునర్నిర్మించిన గద్దెలకు ప్రారంభోత్సవం

ములుగు జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. సాధారణంగా రాజధానిలోని సచివాలయానికే పరిమితమయ్యే రాష్ట్ర మంత్రివర్గ అత్యున్నత స్థాయి సమావేశం, ఈసారి వనదేవతల సన్నిధిలో.. ప్రకృతి ఒడిలో జరగనుంది. తెలంగాణ రాష్ట్ర

మిగతా 5 లో



## గణతంత్ర వేడుకలపై ఉగ్ర నీడ

- దేశ రాజధాని ఢిల్లీలో హై అలర్ట్
- గగనతలం నుంచి భూతలం వరకు కట్టుదిట్టమైన భద్రత
- హెటళ్లు, లాడ్జీలు, సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు

06

నామకరణాల మార్పుతో

## ప్రజల జీవితాల్లో వచ్చే మార్పు

శాంతి ర్యాలీని అడ్డుకోవడం అప్రజాస్వామికం

సికింద్రాబాద్ అస్తిత్వం కోసం కేటీఆర్ గర్జన



హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి అనాలోచితంగా తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధాన కోసం చేపట్టి శాంతి ర్యాలీలో

మిగతా 6 లో



## బెలూన్ ఫెస్టివల్‌పై తప్పుడు ప్రచారం వద్దు

- చెరువులో దిగలేదు.. అది సురక్షిత ల్యాండింగ్
- 18 బెలూన్లు క్షేమం.. ప్రయాణికులు సురక్షితం
- వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి

.. వివరాలు 2లో

## మా అస్తిత్వం కోసం పోరాడే హక్కు లేదా..?



రేవంత్ రెడ్డికి ఒక న్యాయం..

మాకో న్యాయమా

05

- సికింద్రాబాద్ ర్యాలీ అరెస్టులపై తలసాని ఆగ్రహం
- అర్ధరాత్రి అనుమతి నిరాకరణ పై మాజీ మంత్రి ధ్వజం

# సమ్మక్క- సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం







తెలంగాణ బ్యూరో, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణా గడ్డపై ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాల పండగ, అన్యాయంపై గిరిజన శౌర్యానికి నిదర్శనం.. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు సర్వం సిద్ధమైంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం అడవుల్లో ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ విలక్షణ జాతర, ఈ ఏడాది జనవరి 28 నుండి 31 వరకు కన్నులపండువగా జరగనుంది. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనుసరి అనసూయ (సీతక్క) స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా, "ప్రజా ప్రభుత్వం" కృతనిశ్చయంతో పనిచేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పచ్చని అడవుల మధ్య కొలువైన గిరిజన తల్లుల ఆశీస్సులు పొందేందుకు తరలివచ్చే భక్తుల కోసం మేడారం ముస్తాబైంది.

ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

మొబైల్ నెట్ వర్క్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్దతిలో 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోస 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు.

285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్దం చేశారు. వీటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు.

ఆలయాలు, ప్రధాన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నాయి. భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు.

జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు.

అటవీ శాఖ ద్వారా పార్కింగ్, రోడ్లతో పాటు పర్యావరణ సంరక్షణ చేపడుతుండగా, ఐటిడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు కొబ్బరి కాయ, బెల్లం, ఇతర వ్యాపారాల కోసం లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తంగా మేడారం మహాజాతర--2026ను ప్రపంచ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం, సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది.

### జాతర షెడ్యూల్ 2026:

- జనవరి 28 (బుధవారం): కన్నేపల్లి నుంచి సారలమ్మను, కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగుండ్ల నుండి పగిడిద్దరాజును గద్దెలకు తీసుకువస్తారు.
- జనవరి 29 (గురువారం): చిలుకలగుట్ట నుండి సమ్మక్కను పూజారులు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టిస్తారు. ఇది అత్యంత కీలక ఘట్టం.
- జనవరి 30 (శుక్రవారం): భక్తులు అమ్మవార్లకు మొక్కులు, నిలువెత్తు 'బంగారం' (బెల్లం) సమర్పించుకుంటారు.
- జనవరి 31 (శనివారం): దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.

### అత్యాధునిక వసతులతో మీడియా సెంటర్

మేడారం మహా జాతర విశేషాలను దేశ విదేశీ భక్తులకు అనుక్షణం, ఎప్పటికప్పుడు అందించుటకు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇతర ప్రచార, ప్రసార మాద్యమాల సౌకర్యార్థం రాష్ట సమాచార పౌర సంబందాల శాఖచే అమ్మవార్ల గద్దెల పక్కన ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయనైనది. ఇక్కడ మీడియా సెంటర్ నుండి, ఫోటోలు, వీడియోలు మరియు వార్తలు నేరుగా పంపించుకొనే ఏర్పాటు చేయడం జరిగింది.

### రవాణా పార్కింగ్

**పార్కింగ్ స్థలాలు: 42**
**మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు**
**టీజీఎస్ఆర్టీసీ బస్సులు: 4,000**
**మొత్తం ట్రిప్పులు: 51,000**
**ఆర్టీసీ సిబ్బంది: 10,441**



### మేడారం మహా జాతరకు భారీ ఏర్పాట్లు

విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది
ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది
పరిపాలనా విభజన: 8 జోన్లు, 42 సెక్టర్లు
కమ్యూనికేషన్ -- టెక్నాలజీ
శాశ్వత మొబైల్ టవర్లు: 27
తాత్కాలిక మొబైల్ టవర్లు: 33
VHF సెట్లు: 450

### తాగునీరు డ్రెస్సింగ్ రూములు

తాగునీటి నల్లాలు: 5,482
జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119
పారిశుధ్యం
బ్లాకులు: 285
టాయిలెట్లు: 5,700
పారిశుధ్య సిబ్బంది: 5,000
ట్యాంకర్లు: 150
ట్రాక్టర్లు: 100
స్వీపింగ్ మెషిన్లు: 18
జేసీబీలు: 12
స్వచ్ఛ ఆటోలు: 40
డోజర్లు: 16
విద్యుత్ -- లైటింగ్
ట్రాన్స్ఫార్మర్లు: 196
విద్యుత్ స్తంభాలు: 911
విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ
విద్యుత్ సిబ్బంది: 350
డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28



### వైద్యం మరియు భద్రత

- **వైద్య సిబ్బంది: 5,192**
- **అంబులెన్సులు: 30**
- **బైక్ అంబులెన్సులు: 40**
- **ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు**
- **రోజుకు మెడికల్ క్యాంపులు: 30**

#### జంపన్నవాగు భద్రత

- **గజ ఈతగాళ్లు: 210**
- **సింగరేణి రెస్క్యూ: 12**
- SDRF **బృందాలు: 100**
- **అగ్నిమాపక సిబ్బంది**
- **ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15**
- **ఫైర్ ఫైటర్లు: 268**




### మేడారం మీడియా సెంటర్ లో కల్పించిన వసతులు

100o100 ఎజూఎం సామర్థ్యం కలిగిన ఇంటర్నెట్ సదుపాయం.
20 హై కన్ఫిగేషన్ క్యశీపూటర్లు.
జిరాక్స్ మిషన్. పాక్స్, ప్రింటర్లు
ల్యాండ్ ఫోన్ సౌకర్యంతో పాలు, భోజన వసతి కూడా కల్పించడం జరిగింది.



# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, జనవరి 17 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు జవహర్నగర్ కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన రమణన్న బస్తీబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల ప్రభుత్వ పాలనలో పట్టణాల పరిస్థితి అధోగతికి చేరిందని, కనీస మౌలిక వసతులు కూడా ప్రజలకు అందించలేక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలు సమస్యలు చెబుతుంటే ఇక్కడ ఓట్లేన్ని అని అడుగుతుండు, అలా ఉంది ప్రస్తుత





పాలకుల పరిస్థితి. ఏమి చేయాలన్న ఓట్లు రావాలి అనే పద్ధతి వ్యవహరిస్తుంది. ప్రభుత్వం మౌనంగా ఉండటం, అధికార యంత్రాంగం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం. బిఆర్ఎస్ ప్రభుత్వం మా హయాంలో పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజలపై భారం మోపడం తప్ప అభివృద్ధి చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇకనైనా ప్రజలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గుర్తించి ప్రశ్నించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి అబ్బద్దాల పునాదులపై వెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఓట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డిని అదాపాతాళానికి తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు






భూపాలపల్లి, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అక్కడ నివసిస్తున్న వృద్ధులు తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మారి ప్రజలకు మరింత సేవ చేయాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటారు. తదుపరి భూపాలపల్లి టౌన్‌లోని అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేస్తూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా ప్రజల సేవకే తాము అంకితమని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు పార్టీ నినాదాన్ని తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్పీకే సాగర్, జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, బండి సునీల్, సుంకరి సందీప్, జింకల శ్రీను, రొడ్డ శ్రీనివాస్, అనంతుల సంపత్ (బొట్టు), అశోక్, సంతోష్, రంజిత్, నవీన్, సమ్మయ్య, సాయి రాజేందర్, శ్రీధర్, రాంబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన భూక్య జంపన్న



గోవిందరావుపేట, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం, గ్రామం చల్వాయి గ్రామ వాస్తవ్యులు సత్తు బద్రయ్య ఈ రోజు గుండే పోటుతో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న చల్వాయి గ్రామానికి చేరుకొని సత్తు భద్రయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, భద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో జంపన్నతో పాటు బీఆర్ఎస్ గోవిందరావు పేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షులు పూర్ణ చందర్, నాయకులు అంబటి వినయ్, కనకయ్య, కొంపల్లి కృష్ణ రెడ్డి, బూరెటి మధు, దర్శనల సంజీవ, రెడ్ల శ్రీనివాస్, గజ్జల రంజిత్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

# గెట్ టు గెదర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, జనవరి 17 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలోని మున్సిపాలిటీ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న జంగేడు--భూపాలపల్లి గెట్ టు గెదర్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వృత్తులు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అందరూ ఒకే వేదిక పై కలవడం ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గత స్మృతులను గుర్తుచేసుకునే ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఇట్టి కార్యక్రమానికి నన్ను కూడా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం ద్వారా మరింత క్రమశిక్షణ, స్నేహభావం పెరుగుతాయని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతలో ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి




పరకాల, జనవరి 17 (తీన్మార్ న్యూస్): శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరవీరుల భవనం యందు వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు, విశ్రాంతి, వినోదం మరియు భద్రత కల్పించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వయో వృద్ధులు సమాజంలో గౌరవంగా, ఆనందంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నాం

**ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం**



పరకాల, జనవరి 17 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ మరియు పరకాల,నడికూడ మండలాలకు చెందిన 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14వేల 268 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2576 మందికి 25కోట్ల 78లక్షల 98వేల816 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.

## ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ పత్రాలు లేని వాహనాలపై కేసులు



మహబూబాబాద్ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఫిట్‌నెస్ మరియు కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రం లేని వాహనాలపై 4 కేసులు నమోదు చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్, వెంకట్ రెడ్డి అన్నారు.

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన కుంజా సూర్య



ములుగు, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన తడందుల పోషాలు ఈ రోజు అనారోగ్యంతో చనిపోగా వారి నివాసంలో పోషాలు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య. వారి వెంట గ్రామ సర్పంచ్ అర్రెం వెంకన్న, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, మాజీ సర్పంచులు నూనెటి సాంబయ్య, ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, గ్రామ నాయకులు అర్రెం నారాయణ, భూషణ్, యూత్ నాయకులు తిరుపతి, మహిపాల్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ట్రస్ట్ బోర్డు మండల డైరెక్టర్ గా గంగలక్ష్మి పోడెం రాణి ప్రమాణస్వీకారం



కన్నాయిగూడెం, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజనుల మహా కుంభమెలా మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర 2026 మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇర్ప సుకన్య సునీల్ దొర ఈరోజు మేడారం చైర్మన్ గా మంత్రి సీతక్క ఈవో వీరాస్వామిల చేతులమీదుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. అలాగే మేడారం ట్రస్ట్ బోర్డు కన్నాయిగూడెం మండల డైరెక్టర్ గా జనగాం గంగలక్ష్మి-పోడెం రాణిలు మంత్రి సీతక్క మరియు కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జి జాడి రాంబాబు (సర్పంచ్) ల చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. అలాగే కన్నాయిగూడెం మండల డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన గంగలక్ష్మి -పోడెం రాణిలను మండల అధ్యక్షులు



ఎండీ, అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జి జాడి రాంబాబు మరియు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానంచి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గంగలక్ష్మి -పోడెం రాణిలు మాట్లాడుతు మా డైరెక్టర్ పదవులకు సాకరించిన మంత్రి సీతక్కకి డీసీపీ అధ్యక్షులు పైడకుల అశోక్ అన్నకి, చైర్మన్ ఇర్ప సుకన్య -సునిల్ కి యువనేత సూర్యకి మార్కెట్ కమిటీ ములుగు జిల్లా చైర్మన్ రేగా కళ్యాణికి, మార్కెట్ కమిటీ మండల డైరెక్టర్ చేర్ప పగిడయ్యకి, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామ అధ్యక్షులకు యూత్ నాయకులకు మండల మహిళలకు సాకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు, తెలియజేస్తున్నాను ప్రతీ ఒక్కరు శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మల జాతరకు ప్రతి ఒక్కరు వచ్చి భక్తి శ్రద్దలతో అమ్మవార్లని దర్శనం చేసుకొవాలని మండల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు

# పరకాల మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**కలెక్టరేట్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల డ్రా**




హనుమకొండ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వుడ్, వార్డు అన్ రిజర్వుడ్, 9వ వార్డు అన్ రిజర్వుడ్, 10వ వార్డు జనరల్ మహిళ, 11 వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళా, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్పి జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపాలిటీ కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ మరియు ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలిపారు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు.




**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లో**

మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28 గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53; మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54, 36,7,22,4,56,8,41,37,57,2,1,16 అన్‌రిజర్వ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58 గా నిర్ణయించబడ్డాయి.

**అశ్వరావుపేట మున్సిపాలిటీ**

22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9. ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22. బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3. సాధారణ మహిళలు 6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్ 5 (10, 11, 13, 18, 19) గా ఖరారు అయ్యాయి.

ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3. ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21. బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17. సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్ 6 (1, 7, 8, 20, 22, 23) గా ఖరారు అయ్యాయి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు, ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేర మున్సిపాలిటీ రిజర్వేషన్ ఖరారు



జనగాం జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని జనగాం మున్సిపాలిటీ లోని 30 వార్డు లు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డు ల రిజర్వేషన్ ఖరారు లో భాగంగా

మున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లకు 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రవి**



హనుమకొండ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. పోలీసు శాఖ, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కలెక్టరేట్ల వద్ద వేదిక డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, సీటింగ్ ఏర్పాట్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు బారికేడింగ్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మి రమాకాంత్, విద్య, వైద్య, విద్యుత్, పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా పని చేయాలి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన గండ్ర వెంకట రమణా రెడ్డి**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర**




భూపాలపల్లి, జనవరి 17 (తీన్మార్ న్యూస్): త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడమే ద్యేయంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ వార్డులలో ఇన్చార్జిలను నియమించి వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భూపాలపల్లి అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరిగింది అనేది ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు.

# సిహెచ్సి ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేసిన వైద్యులు

బుర్గంపాడు, జనవరి 17 (తీన్మార్ న్యూస్): బుర్గంపాడు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు. సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవశీ కోసం చేరగా పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రిగా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో ఉండడంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతిని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



### మెరుగైన సేవలు అందించేందుకు కృషి- ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు

గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని,ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచడానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరంతర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు తెలిపారు.

### సేవలు మరింత విస్తృతం చేస్తాశీ -డీసీ ఎచ్ ఎస్ రవి బాబు

ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల మరియు జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ, ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ,పద్మ,జ్యోతి, నర్సింహా , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డా రవి బాబు సిబ్బంది ని అభినందించారు.

# జిల్లాలో మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు



వరంగల్ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని వర్ధన్నపేట నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు.

### వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు)

ఎస్టీ : 2, 7, 8 (3) ఎస్సీ : 1, 12 (2) బీసీ : 11(1) జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6) 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు.

### నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు)

ఎస్టీ (3) : 12, 13, 16 ఎస్సీ (4) : 5, 22, 23, 30 బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29 జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 26 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15)వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభా పురస్కారానికి దేవులపల్లి రమేశ్ ఎంపిక



సిద్దిపేట, జనవరి 17 (తీన్మార్ న్యూస్): నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత దేవులపల్లి రమేశ్, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయుడు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, సంయుక్త ఆధ్వర్యంలో ప్రాచీన కవుల వారసులచే నిర్వహించే, సాహితీ సాంస్కృతిక, పట్టాభిషేక మహోత్సవము, భాగంగా జాతీయ ప్రతిభా పురస్కారానికి కవి, దేవులపల్లి రమేశ్, అక్షర సేవలను, సాహిత్య సాంస్కృతిక తపనను సృజనాత్మకతను గుర్తించి, సాహిత్యానికి కృషి చేస్తున్నందుకు జాతీయ ప్రతిభ పురస్కారనికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ప్రపంచ తెలుగు, సంస్కృతిక కళావేదిక,వారు తెలిపారు. ఈ నెల తేది 21బుధవారం విజయవాడలో జరిగే ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం, నందు జాతీయ ప్రతిభ పురస్కారం ప్రదానం చేయునట్లు దేవులపల్లి రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రచయిత రమేశ్ ను సాహితివేత్తలు, పలువురు అభినందించారు.

# చరిత్ర సృష్టించబోతున్న రేవంత్ సర్కార్

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 18న (ఆదివారం) మేడారంలో రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. వనదేవతల గడ్డపై పాలన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర (జనవరి 28-31) నేపథ్యంలో, ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి కేవలం నగరాలకే పరిమితం కాదని, మారుమూల ప్రాంతాల సంక్షేమమే ధ్యేయమని చాటిచెప్పేలా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

### ఏర్పాట్లు - భద్రత - భక్తుల సౌకర్యం

- ముఖ్యమంత్రి, మంత్రులు మరియు మొత్తం అధికార యంత్రాంగం మేడారంలో కొలువుదీరనుండటంతో జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది.
- వేదిక: మేడారంలోని హరిత హోటల్ కేబినెట్ సమావేశానికి వేదికగా నిలవనుంది.
- దర్శనాలు: కేబినెట్ భేటీ జరిగినప్పటికీ, భక్తుల దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, ఏర్పాట్లు చేశారు.
- భద్రత: సుమారు 1,500 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు.
- బస: ముఖ్యమంత్రి మరియు మంత్రులు ఆ రాత్రి మేడారంలోనే బస చేసి, మరుసటి రోజు (జనవరి 19న) పునర్నిర్మించిన గద్దెలను ప్రారంభిస్తారు.




### సమావేశం ఎజెండా.. కీలక నిర్ణయాలు

- ఈ చారిత్రక సమావేశంలో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది.
- మేడారం అభివృద్ధి: జాతర కోసం కేటాయించిన రూ. 251 కోట్ల నిధుల వినియోగం, శాశ్వత అభివృద్ధి పనులు.
- రాష్ట్ర బడ్జెట్ 2026-27: ఫిబ్రవరిలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ రూపకల్పనపై దిశానిర్దేశం.
- సంక్షేమ పథకాలు: రైతు భరోసా నిధుల విడుదల మరియు ఇందిరమ్మ ఇళ్ల రెండో దశపై నిర్ణయాలు.
- స్థానిక సంస్థల ఎన్నికలు: మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌పై చర్చించే అవకాశం.
- "సచివాలయ గోడల మధ్య జరిగే నిర్ణయాలు నేడు అడవి బిడ్డల మధ్య, వనదేవతల సాక్షిగా జరగబోతుండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక.
- అత్యున్నత స్థాయి పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లే ఈ చారిత్రక క్షణం కోసం యావత్ తెలంగాణ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# మా అస్తిత్వం కోసం పోరాడే హక్కు లేదా..?



హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం బీఆర్ఎస్ ర్యాలీకి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే ర్యాలీకి పర్మిషన్ లేదంటూ పలువురు నిరసనకారులను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద తలసాని మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్ అస్తిత్వం కోసం ర్యాలీ చేయడానికి మాకు హక్కు లేదా? అని ప్రశ్నించారు. ర్యాలీ చేస్తామని ఐదు రోజుల కింద మేము అనుమతి కోరితే, రాత్రి 10:40 గంటలకు పోలీసులు రిజెక్ట్ చేశారని తెలిపారు. ముందే ర్యాలీకి అనుమతి లేదని తెలిపితే మేము కోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకునే వాళ్ళం కదా? అని వెల్లడించారు. అనుమతి లేని సెక్రటేరియట్ ముందు రేవంత్ రెడ్డి ర్యాలీ చేయవచ్చు. రేవంత్ రెడ్డి ర్యాలీకి వెళ్ళే ప్రాంతంలో ఎవరైనా అడ్డుకుంటే వారిని అరెస్ట్ చేస్తారని ఫైర్ అయ్యారు. మేము ర్యాలీకి పిలుపునిస్తే కర్ఫ్యూ మాదిరి వేలాది మంది పోలీసులను పెట్టి అందరిని అరెస్టులు చేస్తున్నారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ మండిపడ్డారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే కోర్టు ద్వారా అనుమతి తెచ్చుకుని ర్యాలీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# మేడారం క్యాబినెట్ సాక్షిగా "ఆర్టీసీ కష్టాలకు మోక్షం కలగాలి"

తెలంగాణ బ్యూరో, జనవరి 17 (తీన్మార్ న్యూస్): నేడు మేడారంలో సమ్మక్క-సారక్క సన్నిధిలో జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని యూనియన్ హెచ్చరించింది. గత ఆరు ఏళ్లుగా ఆర్టీసీలో కార్మిక సంఘాలకు అనుమతి లేకపోవడంతో పనిభారం, వేధింపులు పెరిగాయని యూనియన్ తెలిపింది. 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న పే స్కేల్, 2025లో రావాల్సిన రెండో పే స్కేల్, ఆర్టీసీ కార్మికుల విలీనం ప్రక్రియ పూర్తి చేయడం, అపాయింటెడ్ డే ప్రకటించడం వంటి అంశాలను క్యాబినెట్‌లో నిర్ణయించాలని డిమాండ్ చేసింది.



### రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యూటీ

అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, అరియర్స్, టెర్మినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని కోరింది. సిబ్బంది సంఖ్య తగ్గినా మేడారం జాతర, దసరా, సంక్రాంతి ప్రత్యేక సర్వీసులు విజయవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచుతున్న ఆర్టీసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేసి కార్మికుల్లో ఉన్న అసంతృప్తి, అభద్రతా భావాన్ని తొలగించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 33 జిల్లాలు చేసినప్పుడు సికింద్రాబాద్ గుర్తుకు రాలేదా


## సికింద్రాబాద్ అస్తిత్వంపై దుష్ప్రచారం వద్దు

## బీఆర్ఎస్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో జిల్లాల పునర్విభజన అంశం హాట్ హాట్‌గా మారింది. జిల్లాల పునర్విభజన పేరుతో సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్న వేళ ఈ ఆరోపణలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. సికింద్రాబాద్‌పై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. సికింద్రాబాద్ అస్తిత్వానికి ఎలాంటి భంగం కలగదన్నారు. శనివారం ఓ న్యూస్ చానల్‌తో మాట్లాడిన ఆయన 33 జిల్లాలు ఏర్పాటు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం సికింద్రాబాద్‌ను ఎందుకు జిల్లా చేయలేదని ప్రశ్నించారు. గతంలో అశాస్త్రీయంగా జిల్లాలను ఏర్పాటు చేశాని విమర్శించిన మంత్రి ఏ నిర్ణయమైనా అందరి అభిప్రాయం మేరకే తీసుకుంటామన్నారు. హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతామని మరోసారి స్పష్టం చేశారు. కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు మాట్లాడే ముందు మీ పాలనలో ఏం చేశారో చెప్పాలన్నారు.

# జేఈఈ మెయిన్ సెషన్ అడ్మిట్ కార్డులు విడుదల




న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): జేఈఈ మెయిన్ సెషన్ 2 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. జనవరి 21,22,23,24 తేదీల్లో జరగబోయే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యవవమ్ఝఅఅ.త్ఝ.అఅఎ.అఅ అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచింది.ప్రస్తుతం మొదటి నాలుగు రోజులకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదల చేయగా 28,29న జరిగే పేపర్ 2 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తరవాత విడుదల చేయనున్నారు. ఈ పరీక్షలు రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మరో షిఫ్ట్ పరీక్ష జరగనుంది. అడ్మిట్ కార్డు డౌన్ లోడ్ చేసుకోవాలనుకునేవారు యవవమ్ఝఅఅ.త్ఝ.అఅఎ.అఅ వెబ్ సైట్ ఓపెన్ చేయాలి. తరవాత హెూంపేజీలోని జేఈఈ మెయిన్ అడ్మిట్ కార్డు 2026 ఆప్షన్ సెలక్ట్ చేయాలి. తరవాత అప్లికేషన్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ వివరాలను ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి. లాగిన్ అయిన వెంటనే అడ్మిట్ కార్డ్ స్క్రీన్ పై కనిపిస్తుంది. ప్రింట్ అనే ఆప్షన్ పై క్లిక్ చేస్తే జిరాక్స్ కాపీ పొందవచ్చు. ఒకవేళ మీ అడ్మిట్ కార్డ్ లో తప్పులు ఉన్నట్టు అయితే అధికారిక వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చు.

# ట్రంప్ చర్యలను మోదీ ఖండించాలి

## కేంద్ర విదేశాంగ విధానంపై సీపీఐ నారాయణ ధ్వజం

## ఖనిజ సంపద దోపిడీ కోసమే దండకారణ్యంలో యుద్ధం

## ఈ మేరకు నారాయణ ఆరోపణలు

హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): వెనెజువెలాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దుశ్చర్యలను ప్రధాని నరేంద్ర మోదీ ఖండించాలని సీపీఐ నేత నారాయణ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మోదీ సర్కార్ అర్థం లేని విదేశాంగ విధానాల వల్ల దేశంలో రాజ్యాంగ సంక్షోభం వస్తుందని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై యుద్ధం ప్రకటించిందని అన్నారు. కానీ, నక్సలిజాన్ని అణిచివేయడం సాధ్యం కాదని కామెంట్ చేశారు. దండకారణ్యాల్లో విచ్చలవిడిగా బూటకపు ఎన్‌కౌంటర్లకు తెగబడుతూ అక్కడున్న విలువైన ఖనిజ సంపదను దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక నదీ జలాల విషయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే దగ్గర కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సీపీఐ నారాయణ సలహా ఇచ్చారు.

# లక్కీడ్రాల పేరిట సోషల్ మీడియా మోసాలు

## ఇన్‌ఫ్లుయెన్సర్లకు సీపీ సజ్జనార్ సీరియస్ వార్నింగ్

## ఆశ చూపి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు




హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రీల్స్‌లో ఆడంబరమైన బిల్డప్ ఇచ్చి, రియాలిటీలో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు వంటి విలువైన బహుమతులు ఇస్తామంటూ కొంతమంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు లక్కీ డ్రాల పేరిట మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని సీపీ తెలిపారు. బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో వీళ్ళు దర్శనమిస్తున్నారని పేర్కొన్నారు.

### చట్టప్రకారం చర్యలు తప్పవు

అమాయకుల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తూ నిండా ముంచుతున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై చట్టప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ తరహా మోసాలపై ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్-1978 ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మోసాలకు పాల్పడే వారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్‌లైన సరే ఎవరికీ మినహాయింపు ఉండదని సీపీ తేల్చిచెప్పారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండ్ అవుతున్న లక్కీ డ్రా రీల్స్ పోస్ట్ చేశారు.

# ప్రభాకర్ రావును జైల్లో పెట్టడమే లక్ష్యమా..?



న్యూఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్ రావు పిటిషన్‌పై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు దర్యాప్తు సంస్థలకు గట్టి షాక్ తగిలింది.

### విచారణా.. వేధింపా? -- కోర్టు సూటి ప్రశ్న

గత కొంతకాలంగా కొనసాగుతున్న ఈ విచారణపై జస్టిస్ నాగరత్నం ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణాధికారుల ఉద్దేశాన్ని ప్రశ్నిస్తూ న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

"విచారణ పేరుతో ఇంకెంత కాలం కాలయాపన చేస్తారు? మీ విచారణ ఉద్దేశం ఇంకా పూర్తి కాలేదా? ప్రభాకర్ రావును జైల్లో పెట్టడమే లక్ష్యంగా విచారణ సాగుతున్నట్లు కనిపిస్తోంది" అంటూ ధర్మాసనం మండిపడింది.

### ప్రభాకర్ రావు వాదన: పూర్తిగా సహకరించాను

ప్రభాకర్ రావు తరపు న్యాయవాది కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. తమ క్లయింట్ ఇప్పటికే రెండు వారాల పాటు కస్టడీలో ఉన్నారని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలు అడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానమిస్తూ, విచారణకు సంపూర్ణంగా సహకరించారని తెలిపారు. దర్యాప్తును అనవసరంగా పొడిగించకుండా, కేసును ముగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

### ప్రభుత్వానికి చుక్కెదురు

ప్రభుత్వ తరపు న్యాయవాదిపై ప్రశ్నల వర్షం కురిపించిన ధర్మాసనం, దర్యాప్తులో స్పష్టత లోపించిందని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకు పెద్ద ఊరట లభించింది.

అరెస్ట్ నుంచి రక్షణ మార్చి 10వ తేదీ వరకు ప్రభాకర్ రావుపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.

మధ్యంతర రక్షణ పొడిగింపు: ఆయనకు ఉన్న రక్షణను పొడిగిస్తూ విచారణను వాయిదా వేసింది.

కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల విశ్వసనీయతపై ప్రశ్నలు లేవ-నెత్తుతున్నాయి. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే విచారణను సాగదీస్తున్నారా.. అన్న కోణంలో చర్చ మొదలైంది. మార్చి 10న జరిగే తదుపరి విచారణలో ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు సమర్పిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# గణతంత్ర వేడుకలపై ఉగ్ర నీడ



న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఉగ్ర ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. జనవరి 26 వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఉగ్ర సంస్థలు దాడులకు కుట్ర పన్నుతున్నట్లు అందిన సమాచారంతో భద్రతా దళాలు అత్యంత అప్రమత్తమయ్యాయి. విదేశాల్లో తలదాచుకుంటున్న ఖలిస్థానీ ఉగ్రవాదులు, బంగ్లాదేశ్‌కు చెందిన ఉగ్ర ముఠాలు ఈసారి స్థానిక గ్యాంగ్‌స్టర్ల ద్వారా దాడులకు పాల్పడే అవకాశం ఉందని సమాచారం. రాజధాని ఢిల్లీనే కాకుండా ఢిల్లీ మాత్రమే కాకుండా, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో కూడా అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి.

### నో ఫ్లై జోన్లను పటిష్ఠం చేయాలని ఆదేశాలు

ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిగే ప్రమాదం ఉందని, ముఖ్యంగా రెడ్ ఫోర్ట్, కర్తవ్య పథ్ పరిసరాల్లో నో-ఫ్లై జోన్లను పటిష్ఠం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగారు. నగర వ్యాప్తంగా దాదాపు 20 వేల మందితో అదనపు బలగాలను మోహరించారు. హెూటళ్లు, లాడ్జీలు, సెకండ్ హ్యాండ్ కార్ మార్కెట్లపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు. రద్దీ ప్రాంతాల్లో ఉగ్రవాదుల పోస్టర్లను ప్రదర్శిస్తూ, ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే 112 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. రెడ్ ఫోర్టు చుట్టూ షార్ప్ షూటర్లు, ఎన్ఎస్‌జీ కమాండోలను మోహరించారు. ఢిల్లీ సరిహద్దుల గుండా ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈసారి రిపబ్లిక్ డే వేడుకులకు యూరోపియన్ యూనియన్ అగ్రనేతలు ముఖ్య అతిథులుగా వస్తుండటంతో, కేంద్ర ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపడుతోంది. రాబోయే వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా ప్రధాన ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ కొనసాగనున్నట్లుగా కేంద్ర భద్రతా బలగాలు వెల్లడించాయి.

# రైల్వేలో సరికొత్త విప్లవం



న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): భారత రైల్వే రంగంలో మరో సరికొత్త శకం మొదలైంది. దేశీయంగా తయారైన మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా - అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం మాల్దా టౌన్ నుంచి కామాఖ్య వరకు ఈ రైలు తన తొలి ప్రయాణాన్ని చేపట్టింది.

### తగ్గనున్న ప్రయాణ సమయం

ఈ స్లీపర్ రైలు అందుబాటులోకి రావడం వల్ల హౌరా- గువాహటి మధ్య ప్రయాణ సమయం దాదాపు 6 గంటలు తగ్గనుంది. ఆరెంజ్, గ్రే రంగుల్లో మెరిసిపోతున్న ఈ రైలును బీఈఎంఎల్ సంస్థ ఐసీఎఫ్ సాంకేతికతతో రూపొందించింది. ఇందులో ప్రయాణీకులకు విలాసవంతమైన బర్త్‌లతో పాటు ప్రాంతీయ వంటకాలతో కూడిన మెరుగైన క్యాటరింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

### ఈశాన్య రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ

ప్రారంభ రోజైన శనివారం కామాఖ్య-హౌరా స్పెషల్ (02076) రంగియా, న్యూ జల్పాయ్‌గురి, మాల్దా టౌన్, కత్వా వంటి 13 ప్రధాన స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. మాల్దా-కామాఖ్య స్పెషల్ (02075) ఏడు స్టేషన్లలో నిలుస్తుంది. ఈ రైలు కేవలం రవాణా వ్యవస్థనే కాకుండా, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ మధ్య కనెక్టివిటీని పెంచి, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# బెలూన్ ఫెస్టివల్‌పై తప్పుడు ప్రచారం వద్దు

హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అంతర్జాతీయ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లో భాగంగా శనివారం ఉదయం జరిగిన బెలూన్ ల్యాండింగ్‌పై మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిర్వాహకులు ఖండించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం మొత్తం 18 హాట్ ఎయిర్ బెలూన్‌లు డీజీసీఏ నిబంధనలకు అనుగుణంగా గాలిలోకి ఎగిరాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారమే ఇవన్నీ సురక్షితంగా ప్రయాణించి నిర్ణీత ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. అయితే, ఒక బెలూన్ చెరువులో దిగిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఓ బెలూన్ ఉదయం 8 గంటలకు సురక్షితంగా ల్యాండ్ అయిందని ప్రయాణికులు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా బెలూన్ చెరువులో దిగలేదని, అది సాధారణ ల్యాండింగ్ మాత్రమేనని వివరించారు. బెలూన్‌లో ఎలాంటి సాంకేతిక లోపం తలెత్తలేదని, భద్రతాపరమైన ఇబ్బందులు ఎదురుకాలేదని స్పష్టం చేశారు.

### తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దు

హాట్ ఎయిర్ బెలూన్‌లకు విమానాల మాదిరిగా రన్‌వేలు, ముందుగా నిర్ణయించిన ల్యాండింగ్ పాయింట్లు ఉండవని, ఇవి గాలి వీచే దిశను బట్టి ప్రయాణిస్తాయని, పైలట్లు తమ అనుభవంతో సురక్షితమైన ఖాళీ ప్రదేశాలను చూసుకుని ల్యాండ్ చేస్తారని వివరించారు. ఇది అంతర్జాతీయంగా అమల్లో ఉన్న విధానమే" అని నిర్వాహకులు పేర్కొన్నారు. అనుభవం ఉన్న పైలట్లు, రిజిస్టర్డ్ బెలూన్లతోనే ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని వారు కోరారు.

# నామకరణాల మార్పుతో "ప్రజల జీవితాల్లో వచ్చే మార్పు"

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్‌గా నామకరణం చేస్తే అధికారంలో వచ్చిన కాంగ్రెస్ టీజీ మార్చిందన్నారు. దాంతో ఏవరి జీవితాలు మారాయో ఎవరికి ఆనంద కలిగిందో తెలియదని అన్నారు. తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రక నగరం సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయన పాలన 'పిచ్చోడి చేతిలో రాయిలా' మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిర్వహించ తలపెట్టిన 'శాంతి ర్యాలీ'ని ప్రభుత్వం అప్రజాస్వామికంగా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

### సికింద్రాబాద్ అస్తిత్వంపై దాడి

చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పుస్తకాల్లో చదువుకున్న తుగ్లక్ పాలనను నేడు రేవంత్ రెడ్డి రూపంలో చూస్తున్నామని ఎద్దేవా చేశారు. అధికార చిహ్నాల మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తొలగించడం వంటి చర్యల వల్ల ప్రజలకు వచ్చే లాభం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### అభివృద్ధి శూన్యం.. విధ్వంసం నిరంతరం

ఎన్నిలక సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా నగరంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని, కానీ రేవంత్ రెడ్డి వాటిని మళ్లీ మార్చాలని చూడటం ప్రజలకు ఇబ్బందికరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వార్డులు, జోన్లను పెంచి నిధులు ఇచ్చి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీని ప్రభుత్వం భగ్నం చేయడం అన్యాయమని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటి వరకు శాంతి ర్యాలీకి అనుమతినిచ్చి, తెల్లవారేసరికి వేలాది మంది కార్పొరేటర్లను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా? రాహుల్ గాంధీ ఈ అరాచక పాలనపై స్పందించాలని కేటీఆర్ అన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, రాజ్యాంగబద్ధంగా కోర్టును ఆశ్రయించి మరీ 'శాంతి ర్యాలీ'ని నిర్వహించి తీరుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



## భక్తి పారవశ్యంలో మునిగిపోయిన స్టార్ క్రికెటర్లు

భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డే కోసం టీమిండియా ఇప్పటికే ఇండోర్ చేరుకుంది. సిరీస్ 1-1 తో సమానంగా ఉండటంతో, గెలుపు గుర్రం ఎక్కాలనే కసితో ఆటగాళ్లు ఉన్నారు. అయితే మైదానంలో చెమటోడ్చడమే కాకుండా, దైవబలం కోసం టీమిండియా స్టార్ ప్లేయర్లు ఇప్పుడు ఆధ్యాత్మిక బాట పట్టారు. ఇండోర్‌కు అతి సమీపంలో ఉన్న ఉజ్జయినిలోని మహాకాళేశ్వర జ్యోతిర్లింగాన్ని విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్ శనివారం తెల్లవారుజామున సందర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టులో ఇప్పుడు ఆధ్యాత్మిక ధోరణి బాగా కనిపిస్తోంది. కీలకమైన మ్యాచ్‌లకు ముందు ఆటగాళ్లు ఉజ్జయిని మహాకాళుడిని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగే అత్యంత పవిత్రమైన భస్మ హారతిలో విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపిన వీరు, నంది హాల్‌లో కూర్చుని పరమశివుని నామస్మరణలో మునిగిపోయారు. గర్భాలయ చౌకట్ నుంచి స్వామివారిని దర్శించుకుని జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ వారికి స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహుకరించింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం అత్యంత విశిష్టమైనది. ఇది దక్షిణాభిముఖ జ్యోతిర్లింగం కావడం దీని ప్రత్యేకత. ఇక్కడ జరిగే భస్మ హారతి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పూజలు చేస్తే అకాల మృత్యు భయం తొలగిపోతుందని, తలపెట్టిన కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే కేవలం క్రికెటర్లే కాదు, బాలీవుడ్ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు తమ కెరీర్‌లో కష్టకాలం ఎదురైనప్పుడు లేదా పెద్ద విజయాలు సాధించినప్పుడు ఇక్కడికి వస్తుంటారు. కెఎల్ రాహుల్, గౌతమ్ గంభీర్ కూడా నిన్ననే ఈ ఆలయాన్ని సందర్శించడం విశేషం

## బంగ్లాదేశ్ సారథికి ఆయుశ్ మాత్రే నో షేక్‌హ్యాండ్

అండర్ 19 వరల్డ్‌కప్‌లో భాగంగా బులవాయో వేదికగా భారత్ - బంగ్లాదేశ్ యువ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన టీమ్‌ఇండియా తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే అంతకుముందు మైదానంలో అసక్తికర సంఘటన జరిగింది. టాస్ సమయంలో భారత్ కెప్టెన్ ఆయుశ్ మాత్రే, బంగ్లాదేశ్ సారథికి షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు! ప్రస్తుతం క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.ప్రస్తుతం భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశంలో దౌత్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. ఈ కాంట్రవర్సీ క్రికెట్‌దాకా వచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఈ క్రమంలో తాజా మ్యాచ్‌లో టాస్ సమయంలో బంగ్లా కెప్టెన్ జవేద్ అబ్రార్‌తో టీమ్‌ఇండియా కెప్టెన్ ఆయుశ్ మాత్రే షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. దీంతో ఇది క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే దీనిపై అటు బంగ్లాగానీ, భారత్‌గానీ అధికారికంగా స్పందించలేదు. బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశ పేస్ బౌలర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఐపీఎల్ నుంచి తప్పించింది. బోర్డు ఆదేశాల మేరకు వేలంలో ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేసిన కోల్‌కతా ఫ్రాంచైజీ అతడిని జట్టులోంచి రిలీజ్ చేసింది. దీంతో ప్రతి చర్యగా వచ్చే నెలలో భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ జట్టును ఇక్కడికి పంపేందుకు బీసీబీ నిరాకరిస్తోంది. భారత్‌లో కాకుండా శ్రీలంకలో తమ మ్యాచ్‌లు ఆడేలా రీ షెడ్యూల్ చేయాలని ఇటీవల ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. దీనిపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై ఐసీసీ ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.గతేడాది పహల్గామ్? ఉగ్రగాడికి నిరసనగా ఆసియా కప్?లో భారత సీనియర్ క్రికెటర్లు పాకిస్థాన్?తో కరచాలనం చేయలేదు. ఆ టోర్నీలో పాక్?తో మూడుసార్లు భారత్ తలపడగా, మూడుసార్లు కూడా మన ప్లేయర్లు దాయాది జట్టు ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. ఫైనల్‌లో నెగ్గిన తర్వాత కూడా పాకిస్థాన్?కు చెందిన మోసిన్ నఖ్వీ చేతిలమీదుగా ట్రోఫీని అందుకునేందుకు టీమ్‌ఇండియా నిరాకరించింది. దీంతో నఖ్వీ ఈ ట్రోఫీని తనతోపాటు తీసుకెళ్లాడు. ఆ ట్రోఫీ ఇంకా భారత్?కు అందలేదు. ప్రస్తుతం దీనిపై కూడా కాంట్రవర్సీ నడుస్తోంది. 2025 మహిళల వన్డే వరల్డ్?కప్?లో భారత్- పాకిస్థాన్ మధ్య మ్యాచ్?లోనూ ఇదే పునరావృతం అయ్యింది. పురుషుల క్రికెట్?లోలాగే మహిళలు కూడా పాకిస్థాన్ క్రికెటర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలోగానీ, మ్యాచ్? ముగిసిన తర్వాతగానీ టీమ్‌ఇండియా ప్లేయర్లు పాకిస్థాన్ క్రీడాకారిణులతో కరచాలనం చేయలేదు. ఇదే పాలసీని ఇప్పుడు యువ భారత జట్టు కూడా కొనసాగించింది.తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌటైంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. అభిజ్ఞాన్ కుందు (80; 112 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), వైభవ్ సూర్యవంశీ (72; 67 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. కనిష్క్ చౌహాన్ (28) ఫర్వాలేదనిపించాడు. ఆయుష్ మాత్రే (6), వేదాంత్ త్రివేది (0) నిరాశపర్చడంతో ఆరంభంలోనే భారత్ 12 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహద్ 5, ఇక్బాల్ 2, హకీమ్ తమీమ్ 2, పావెజ్ జిబోన్ ఒక వికెట్ పడగొట్టారు.

# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

### కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం కీలక ప్రకటన



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్?కు కిక్కిచ్చే న్యూస్. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ మేరకు అనుమతి లభించినట్లు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం శనివారం ప్రకటించింది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సూచించిన నిర్దిష్ట నిబంధనలు, షరతులకు అనుగుణంగానే చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ ఉంటుందని తెలిపింది. 'ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించడానికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు హోం శాఖ, కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని ప్రకటించడానికి మేం సంతోషిస్తున్నాం' అని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో 2026 ఐపీఎల్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లు చిన్నస్వామిలోనే నిర్వహించనున్నారు. ఈ వార్తతో ఆర్సీబీ ఫ్యాన్స్?లో జోష్ నిండినట్లైంది.కాగా, 2025 ఐపీఎల్?లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంతో జూన్ 04న చిన్నస్వామి స్టేడియంలో సక్సెస్ సంబరాలు నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఊహించిన దానికంటే అధికంగా అభిమానులు రావడంతో స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఘటనలో 11 మంది మృతి చెందారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ వేసింది.చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌ల నిర్వహణకు సురక్షితం కాదని ఈ కమిషన్ తేల్చింది. దీంతో ఆ తర్వాత ఈ స్టేడియంలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేసిన అన్ని మ్యాచ్?లను షిఫ్ట్ చేశారు. తర్వాత కర్ణాటక డొమెస్టిక్ మహారాజా ట్రోఫీని కూడా ఆగస్టులో మైసూరుకు తరలించారు. ఆ తర్వాత మహిళల వన్డే వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామిలో కొన్ని మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, వాటిని వేరే వేదికలకు మార్చారు. విజయ్ హజారే ట్రోఫీలోని మ్యాచ్?లు కూడా ఇక్కడ జరగాల్సి ఉండగా, అనుమతి లేకపోవడంతో ఆ మ్యాచ్?లను బీసీసీఐ ఎక్స్?లెన్స్?కు తరలించారు. అయితే ఇప్పుడు కొన్ని షరతులతో మ్యాచ్‌లు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ఫ్యాన్స్?కు కచ్చితంగా ఆనందాన్ని ఇస్తుంది. కాగా, 2026 ఐపీఎల్ మార్చి 26 నుంచి ప్రారంభం కానుంది.



## చిత్తుగా ఓడిన ముంబై ఇండియన్స్!

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు మరో ఘోర పరాజయం ఎదురైంది. యూపీ వారియర్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. యూపీ కెప్టెన్ మెగ్‌లాన్నింగ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. మెగ్ లాన్నింగ్(45 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 70), ఫోబే లిట్చ్‌ఫీల్డ్(37 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో నాట్ సివర్ బ్రంట్ రెండు వికెట్లు తీయగా.. అమెలియా కేర్ మూడు వికెట్లు పడగొట్టింది. నికోలా కేరీ, హీలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసారు. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 165 పరుగులే చేసి ఓటమిపాలైంది. అమెలియా కేర్(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్), అమన్‌జోత్ కౌర్(24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 41 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లో శిఖా పాండే(2/30) రెండు వికెట్లు తీయగా.. క్రాంతి గౌడ్, సోఫీ ఎక్లెస్టోన్, దీప్తి శర్మ, చోలే ట్రయాన్ తలో వికెట్ తీసారు. లక్ష్యచేధనలో ముంబై బ్యాటర్లు తేలిపోయారు. ఓపెనర్లు హీలీ మాథ్యూస్(13), సజీవన్ సజన(10) నిరాశపర్చారు. దాంతో ముంబై పవర్ ప్లేలో 2 వికెట్లకు 38 పరుగులే చేసింది. ఆ వెంటనే నాట్ సివర్ బ్రంట్‌ను శిఖా పాండే పెవిలియన్ చేర్చింది. నికోలా కేరిని దీప్తి శర్మ ఔట్ చేయగా.. హర్మన్‌ప్రీత్ కౌర్(18) ట్రయన్ వెనక్కి పంపింది. దాంతో ముంబై 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో అమెలియా కేర్, అమన్‌జోత్ కౌర్ పోరాడారు. కానీ ఛేజింగ్ రన్‌రేట్ ఎక్కువగా ఉండటంతో ముంబైకి ఓటమి తప్పలేదు. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన ముంబైకి ఇది మూడో పరాజయం. రెండు సార్లు యూపీ వారియర్స్ చేతిలోనే ఓడటం గమనార్హం.

## యువరాజ్, లారా నా ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు

### టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ




టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. టీమిండియా క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల పేర్లు కాకుండా ఇతర పేర్లు చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా ఒకరి పేరు కాకుండా ఈ 14 ఏళ్ల కుర్రాడు ఇద్దరు ఆటగాళ్లు తన ఆల్‌టైమ్ ఫేవరేట్ అని పేర్కొన్నాడు. ఇందులో ఒకరు భారత ఆటగాడు ఉండగా.. మరొకరు విదేశీ ప్లేయర్ ఉన్నాడు. ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని వెల్లడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం ప్రతీ ప్లేయర్ తమను తాము పరిచయం చేసుకోవాల్సి ఉంటుంది. తమ బ్యాటింగ్, బౌలింగ్ శైలితో పాటు ఫేవరేట్ క్రికెటర్ల పేరు చెప్పాలి. అంతేకాకుండా బ్యాటర్లు అయితే తమ ఫేవరేట్ షాట్, బౌలర్లు అయితే తమ ఫేవరేట్ బాల్ ఏంటో తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రతీ మ్యాచ్‌అబశ్రీశ్రీలో ప్లే చేస్తుంటారు. బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత బ్యాటర్ల వీడియోలు.. బౌలింగ్ చేస్తున్న బౌలర్ల వీడియోలను చూపిస్తారు. ఈ క్రమంలోనే వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ ప్లేయర్ల పేర్లు వెల్లడించాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా తమ ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు అని చెప్పుకొచ్చాడు. తనకు పుల్ షాట్ అంటే చాలా ఇష్టమని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జనవరి 15(గురువారం)న ప్రారంభమైన అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్.. తమ తొలి మ్యాచ్‌ను అమెరికాతో ఆడింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(2) విఫలమైనా.. భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అతి పిన్న భారత ప్లేయర్‌గా నిలిచాడు. 14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల 88 రోజుల వయసులో అండర్ 19 ప్రపంచకప్ ఆడాడు. 2020లో జరిగిన టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. తాజాగా ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు.


## వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్

పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతున్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ రిపీట్ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు

## రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు


టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు. వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణెళిష్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.





# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'సౌండ్ స్టోరీ' టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.





# హిట్టు కొట్టి చూపించా

## వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్

'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# మరో భిన్నమైన కథతో ధనుష్.. కర మూవీ

రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మ-రోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. కథ, పాత్ర పరంగా ఈ సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతోందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.




# తెలుగమ్మాయి గ్లామర్ షో తగ్గేదేలే!

రాజ్ అండ్ డీకే చాలామంది జీవితాలను మార్చారు. ఈ ట్యాలెంటెడ్ దర్శకరచయితలు చాలామంది తెలుగు నటులు, నటీమణులకు తమ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో అవకాశాల్ని కల్పించారు. అలా అవకాశం అందుకున్న ఒక తెలుగమ్మాయి శ్రేయా ధన్వంతరి. సమంత రూత్ ప్రభు కంటే ముందే రాజ్ అండ్ డీకే శ్రేయాకు తమ వెబ్ సిరీస్ లో అవకాశాలు కల్పించారు. శ్రేయా ఇటీవల ముంబైలో పాపులర్ అవ్వడానికి వరుస అవకాశాలు అందుకోవడానికి అవసరమైన సాయం చేసింది రాజ్ అండ్ డీకే. శ్రేయా ధన్వంతరి గ్లామర్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతో ఎదగాలనుకుంటున్న తెలుగమ్మాయి. మధురా శ్రీధర్ 'స్నేహగీతం' చిత్రంతో నటిగా కెరీర్ ప్రారంభించింది. మోడల్ గా, రచయిత్రిగా శ్రేయా రాణించారు. ముఖ్యంగా ఓటీటీ రంగంలో రాణించిన శ్రేయా, ఎంపిక చేసుకున్న పాత్రలు స్టార్‌గా నిలబెట్టాయి. శ్రేయా నేపథ్యం పరిశీలిస్తే 29 ఆగస్టు 1988న హైదరాబాద్‌లో జన్మించారు. తన తల్లి తెలుగు వారు.. తండ్రి హిందీ భాష మాట్లాడే వ్యక్తి. ఏవియేషన్ రంగంలో పని చేస్తున్నారు. దీంతో శ్రేయా పుట్టిన రెండు నెలలకే తండ్రి ఉద్యోగ రీత్యా వారి కుటుంబం మిడిల్ ఈస్ట్ కి వెళ్లిపోయింది. శ్రేయా తన బాల్యాన్ని దుబాయ్, బహ్రెయిన్, ఖతార్‌లలో గడిపారు. దాదాపు 17దేశాలలో తన తండ్రి ఉద్యోగం చేసారని వెల్లడించారు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం తిరిగి భారత్‌కు వచ్చిన శ్రేయా వరంగల్‌లోని ప్రతిష్టాత్మకమైన ఎన్.ఐ.టి-ఓరుగల్లు నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుండగానే 'ఫెమినా మిస్ ఇండియా సౌత్ 2008' పోటీలలో పాల్గొని ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు. అనంతరం మిస్ ఇండియా 2008 ఫైనలిస్ట్‌గా నిలిచారు. 2009లో అక్కినేని నాగచైతన్య మొదటి సినిమా 'జోష్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 2010లో 'స్నేహగీతం' సినిమాలో శైలు అనే ప్రధాన పాత్రలో నటించి మెప్పించారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463